జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 26-5-2025 పేజీలు : 6

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జూనియర్ లెక్చరర్లు

**జగిత్యాల టౌన్, మే25, ప్రజాజ్యోతి:**




తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం రోజున జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్ లకు రెండవ వార్షిక ఇంక్రిమెంట్ ఆయా కళాశాల ప్రిన్సిపాల్నిలుపుదలచేసినందుకు నిరసనగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులకు హాజరైనారు. తమకున్యాయబద్ధంగా వచ్చేటువంటి వార్షిక ఇంక్రిమెంట్ ను కొందరుప్రిన్సిపల్స్అన్యాయంగా నిలిపివేశారు అని జూనియర్ లెక్చరర్లు ఆరోపించారు. తక్షణమే ఇంటర్మీడియట్ ఉన్నతఅధికారులు స్పందించి తమకు వార్షికఇంక్రిమెంట్ ను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ బి711 అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# కానిస్టేబుళ్ల బదిలీలకు రంగం సిద్ధం

**కరీంనగర్ క్రైం, మే 25:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న సివిల్ కానిస్టేబుళ్ల సాధారణ బదిలీలకు రంగం సిద్ధమైంది. కమిషనరేట్‌లో వివిధ పోలీసు ఠాణాలు, సీఐ, ఏసీపీ కార్యాలయాలతో పాటు స్పెషల్ బ్రాంచి, టాస్క్‌ఫోర్స్ వంటి విభాగాల్లో విధులు నిర్వహి స్తున్న సివిల్ కానిస్టేబుళ్ల బదిలీలకు కసరత్తులు నడుస్తున్నాయి. ఒకే పోలీసు ఠాణాలో 3 ఏళ్లు సర్వీసు పూర్తి చేసిన కానిస్టేబుళ్లు బదిలీలకు అర్హులుగా పేర్కొంటూ, వీరికి కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేసేందుకు పోలీస్‌కమిషనర్ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు మరో ఠాణాకు బదిలీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన కానిస్టేబుళ్లు కమిషనరేట్ వ్యాప్తంగా 69 మంది ఉన్నట్లు గుర్తిం చారు. ఈ 69 మంది కానిస్టేబుళ్లు ఐదు పోలీసు టాణాలను ఎంపిక చేసుకుని సీపీఓలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో కానిస్టేబుల్‌కు ఐదు పోలీసు ఠాణాలను కోరుకునేందుకు (ఆప్షన్) అవకాశం కల్పించారు. ప్రాధాన్యతాక్రమంలో ఎంపిక చేసుకుని దరఖాస్తులను సీపీ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. అయితే కానిస్టేబుళ్లు వారి స్వంత మండలం కాకుండా ఇతర పోలీసు ఠాణాలను మాత్రమే బదిలీలకు ఎంపిక చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 30న చివరి గడువుగా విధించారు.



- మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన 69 మందికి స్థానచలనం?
- స్వంత మండలం మినహా 5 ఆప్షన్స్‌తో బదిలీలు
- ఈ నెల 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

---

# భక్తజన సంద్రం.. రాజన్న ఆలయం

**వేములవాడ కల్చరల్, మే 25:**

పేదల దేవుడు.. కోడెమొక్కుల దేవుడుగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 60వేల మంది భక్తులు తరలివచ్చినట్లు ఆలయాధికారులు అంచనా వేశారు. శ్రీరాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు ఉదయాన్నే ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించి కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీపార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొని తిరిగి ప్రయాణమయ్యారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు, సూపరింటెండెంట్‌లు, పీఆర్వో ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయ అర్చకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, సాయంత్రం ఆలయ అద్దాల మండపంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతే కాకుండా ముస్తాబాద్ మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రాజిరెడ్డి సరిత దంపతులు రాజన్న నిత్యాన్నదాన సత్రానికి లక్ష రూపాయలు విరాళంగా ఏఈవో శ్రావణ్‌కుమార్‌కు చెక్కును అందజేశారు.



# వివేక్ కుటుంబం కుల రాజకీయాలు మానాలి

## - ఐఎన్‌టియూసీ నాయకుల హెచ్చరిక



**రామగిరి, మే 25 (ప్రజాజ్యోతి):** చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబం కుల రాజకీయాలు మానుకోవాలని ఐఎన్‌టియూసీ నాయకులన్నారు. శనివారం సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఐఎన్‌టియూసీ కార్యాలయంలో ఈ మేరకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి గతంలో ద్రోహం చేసినట్లే ఇప్పుడు మళ్లీ ద్రోహం చేస్తోందని ఐఎన్‌టియూసీ నేతలు ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో కుల రాజకీయాలకు తావు ఉండదని, మంత్రి శ్రీధర్ బాబుపై చేస్తున్న విమర్శలు ఉద్దేశపూర్వకమైనవేనని అన్నారు. ఐఎన్‌టియూసీ ఆర్‌జీ-3 %ఓ% ఏపీఏ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట.రవీందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విభాగాల నాయకులు రామిల్ల మనోహర్, కిషన్ నాయక్, సదానందం, నారెడ్ల శ్రీనివాసరావు, మందల కొమురయ్య, ఎండి జుబేర్ మాట్లాడారు.వారు మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథనిలో భారీ మెజార్టీ సాధించిందన్నారు.కాకా వెంకటస్వామి సేవలు గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి గౌరవం ఇచ్చిందని, కానీ అదే కుటుంబం పార్టీకి నష్టం చేసేలా వ్యవహరించడం బాధాకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్‌లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో గడ్డం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, రాజకుమార్, సత్రం సమ్మయ్య, సాయి కృష్ణ, బెల్లం శ్రీను, కె. సుధాకర్, వెంకటస్వామి, ఈ. కుమారస్వామి, ఎల్. సందీప్, రవి, ఈ. శ్రీనివాస్, సతీష్, నరేందర్, జి. రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి సివిల్ స్కోర్ నిబంధన ఉన్నట్ల లేనట్లా

## లేదని ఉపముఖ్యమంత్రి ప్రకటన ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని అధికారులు

## అయోమయానికి గురవుతున్న దరఖాస్తుదారులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 25** చదువుకొని ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల కు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సాహూ ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజు వికాస్ దరఖాస్తు దారులు ప్రభుత్వం సివిల్ స్కోర్ అనే నిబంధన పెట్టడం మరోసారి సివిల్ స్కోర్ సంబంధం లేదని స్వయాన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కప్రకటించడంతో ఓవైపు అధికారులు దరఖాస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సివిల్ స్కోర్ కు పథకానికి సంబంధం లేదని ప్రకటించడంతో ఆనందం వ్యక్తం చేశారు ప్రకటన చేసిన అప్పటికి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయకపోవడంతో ఎంపిక చేసే మండల పరిషత్ అధికారులు సివిల్ స్కోర్ ఉన్న దరఖాస్తుదారుల పేర్లను పరిశీలించడం బట్టి చూస్తే సివిల్ స్కోర్ ఉన్నట్టే అని తెలుస్తుంది గత ప్రభుత్వ పాలనలో యువతి యువకులను విస్మరించిందని కాంగ్రెస్ రేవంత్ సర్కారు మళ్లీ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పెట్టడంతో ఆనందించిన యువతీ యువకులు సివిల్ స్కోర్ అనే నిబంధన పెట్టడంతో తీవ్రంగా కాంగ్రెస్ సర్కారుపై మండిపడుతున్నారు సివిల్ స్కోర్ అనే నిబంధన పెట్టడం ఏందని పలువురు ప్రశ్నిస్తున్నారు సివిల్ స్కోర్ అనే నిబంధన ఉంటే తీవ్రంగా ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉంది ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటించిన విధంగా సివిల్ స్కోర్ అనే నిబంధన తొలగించి నట్లు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు రుణ సదుపాయం అందించి ఆదుకోవాలని యువత కోరుతున్నారు.

# మాన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు



**కొనరావుపేట మే:25(ప్రజా జ్యోతి)** మండలంలోని వట్టిమల గ్రామంలో 122 వ మాన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొని మోడీ ప్రసంగం వింటున్న మండల బిజెపి నాయకులు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై యువత కూడా పెద్ద ఎత్తున పాల్గొని తిరంగ యాత్రలు నిర్వహించడం శుభసూచకంగా మాట్లాడుతూ స్వయం శాఖ సంఘాలు మరియు చేతివృత్తులను ప్రోత్సహించడం గురించి అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేస్తూ వ్యవసాయ వినియోగంలో డ్రోన్లను వినియోగించడం కొనియాడారు అలాగే కుటీర పరిశ్రమల నుంచి పెద్దపెద్ద ఇండస్ట్రీల వరకు దేశం మీద అభివృద్ధి చెందుతుందని ప్రతి విషయం గురించి ప్రజలకు వివరించాలని అన్నారు అలాగే యోగా దినోత్సవం భారత ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ సీనియర్ నాయకులు ఎద్ల సుధాకర్ గంగయ్య జెట్టి విజయ్ సురేష్ మధు శ్రీకాంత్ అఖిల్ సురేష్ శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు

# పోచమ్మ బోనాలు

**కొనరావుపేట: మే.25(ప్రజాజ్యోతి)** మండలంలోని సుద్దాల గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బైండ్ల వారి డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి తిరుగుతూ పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కారు



# సేంద్రియ పంటలను పండించే రైతులకు ప్రభుత్వం సహకరించాలని ప్రభుత్వ విప్‌కు వినతి



**కోనరావుపేట:మే.25((ప్రజాజ్యోతి)** మండలం ధర్మారం గ్రామంలో దశరథ సేంద్రియ వ్యవసాయ క్షేత్రం నిర్వాహకులు మూగాల ఆదర్శ్ కుమార్ ఈ రోజున ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసి సేంద్రియ పంటలను పండించే రైతులను ప్రోత్సాహించాలని అలాగే రాష్ట్రం లో ఒక చోట సేంద్రియ పంటలను అమ్మే మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేసే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు దీనికి అతను సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భవిష్యత్ తరాలకు మంచి పంటలను అందించే ఆలోచన మంచిదని తప్పకుండా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు .అలాగే సేంద్రియ మార్కెట్ యార్డ్ ఎక్కడ ఏర్పాటు చేయాలనే ఒక ప్రణాళిక తయారు చేసి ఇవ్వమని తెలిపారు .ఈ కార్యక్రమంలో సేంద్రియ పంటలు పండించే రైతులు మల్లేశం ,రాజు ,శేఖర్ ,సురేష్ లు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల నియామక పరీక్షను సమీక్షించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, మే 25, (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ సప్తగిరి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల(జి. పి.ఓ) నియామక పరీక్షను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం సమీక్షించారు.గత ప్రభుత్వం రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు, గ్రామాల్లో రెవెన్యూ సేవల పునరుద్ధరణ కోసం గ్రామ పాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు జిపిఓ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వీఆర్వో, వీఆర్ఏలకు ఆదివారం సప్తగిరి కాలనీలోని జడ్పీహెచ్ఎస్ లో రాత పరీక్ష నిర్వహించారు. 189 మంది వీఆర్వో, వీఆర్ఏలు ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోగా 172 మంది పరీక్షకు పరీక్షకు హాజరయ్యారు. రాత పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న, హాజరైన అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్వో పవన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, డిపిఎస్ఓ శ్రీనివాస్, ఏవో సుధాకర్ ఉన్నారు.

# భార్య జ్ఞాపకార్థంగా దుస్తులు, సరుకుల పంపిణీ

**రామగిరి, మే 25 (ప్రజాజ్యోతి):**



కల్వచర్ల గ్రామానికి చెందిన బండి మల్లేష్, తన భార్య బండి లక్ష్మీ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థంగా గ్రామపంచాయతీ సఫాయి 16 మంది సిబ్బందికి దుస్తులు, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భార్యాభర్తల మధ్య ప్రేమకు బండి మల్లేష్ ఒక ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. గ్రామంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల మధ్య ఈ పంపిణీ చర్చకు దారితీసిందన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, వెన్నం శ్రీనివాస్, బండి శ్రీకాంత్, సురాం శ్రీనివాస్, బండి సంపత్, కుందరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ గౌడ్ టీం ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం



**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి), మే 25:**
స్థానిక ఎన్టిపిసి నాలుగో డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షుడు బొడిగ భరత్ గౌడ్ %�ã% టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ కే ప్రవీణ్ కుమార్ ప్రారంభించి మాటాడారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కిడ్నీ, గుండె సమస్యలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంచుకోవడానికి సాధ్యం అవుతుందని తెలిపారు. మూడువందలమందికి పైగా వైద్య పరీక్షలను చేయించుకున్నారు. డాక్టర్లు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానికులు , ఇతర ప్రాంతాల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భరత్ ఫౌండేషన్ సభ్యులు కూర మహేశ్వరరెడ్డి, బత్తుల సమ్మయ్య, సురేష్, సంపెల్లి సంపత్ రావు, రామ్మోహన్, జనగామ లింగయ్య, గొట్టె నాగరాజు, మారేపల్లి మారుతి, బక్కారెడ్డి,బాలరాజు గౌడ్ , కిషన్ రావు, బండారి శ్రీనివాస్, బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీత పాండును సన్మానించిన బీసీ నాయకులు



**జమ్మికుంట, మే25 ( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో దళితరత్న అవార్డు గ్రహిత బత్తుల పాండును బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట అద్యక్షులు కొల్లూరి శంకర్, సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా కొల్లూరి శంకర్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల గోతు%శీ%క బత్తుల పాండు అని కొనియాడారు. జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు నా మిత్రుడు నాలో చైతన్యం నింపి నాకు సామాజిక ఉద్యమ ఓనమాలు నేర్పి నిఖార్సయిన ఉద్యమ కారునిగా తీర్చిదిద్ది నాకు ఉద్యమ నేపద్యాన్ని అందించిన నా గురు సామానులు బత్తుల పాండు కు దళిత రత్న అవార్డు రావటం నాకు గర్వ కారణం అని అన్నారు..తన ఆశయ సాధన సర్వాయిపాపన్న అంబేడ్కర్, కాన్షిరాం కొరకు పాటు పడుతు ముందుకు పోతన్నానని వీరస్వామిగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, జమ్మికుంట మండల కార్యదర్శి జక్కే రవి గౌడ్ పాల్గొన్నారు..

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక వెంకట్ ఫౌండేషన్ వై.రఘునాథం ఎక్సలెన్స్ అవార్డు




**కరీంనగర్ బ్యూరో, మే 25, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నందుకు తనకు (అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత మరియు విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి. నరేందర్ రెడ్డి కి) సోమవారం స్థానిక కరీంనగర్ శివారులోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో వెంకట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలో వివి లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఐపిఎస్ పూర్వ జాయింట్ డైరెక్టర్ సిబిఐ శ్రీ గంప వెంకట్ ఫౌండర్ %ఆ% చైర్మన్ వెంకట్ ఫౌండేషన్, ఇతర అతిధుల చేతుల మీదుగా వెంకట్ ఫౌండేషన్ వై రఘునాథం ఎక్సెంట్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి మార్గదర్శకంగా నిలుస్తున్నందుకు గాను మరియు ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న గాను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ విద్యను అందిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగాలలో సమూలమైన మార్పులు తెస్తున్నందుకుగాను నేడు వై.రఘునాథం ఎక్సెంట్ అవార్డు ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా విద్యారంగానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా వారిని ప్రతిష్టాత్మక స్థానాలలో స్థిరపడేందుకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డు బాధ్యత మరింత రెట్టింపు చేసిన, ఈ అవార్డు రావడానికి కృషి చేస్తున్న సిబ్బందికి మరియు ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు అంకితమిస్తున్నానని తెలుపుతూ సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు,

## రైతులకు పచ్చి రొట్టె ఎరువు విత్తనాలు అందించాలి



**ఇల్లందకుంట,మే25( ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీజన్ కి రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీ పై వెంటనే అందజేయాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు.ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రం లో మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని అధిక దిగుబడి కోసం పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ, పెసరు, నవధాన్యాల విత్తనాలు సబ్సిడీపై రైతులకు ప్రతి సంవత్సరం మే నెలలోనే అందజేసేదని గుర్తు చేశారు. మే నెల పూర్తి కావస్తున్న ఇప్పటికి విత్తనాలు అందించలేదని రుతుపవనాలు ఈ సంవత్సరం ముందుగానే అందుతున్నాయని అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఆలస్యంగా విత్తనాలు ఇవ్వడంతో సరైన సమయానికి అవి ఎదుగుదలకు రావని, ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా రైతులకు పచ్చి రొట్టె విత్తనాలని అందించాలని తెలంగాణ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## పేద ప్రజల పక్షాన నిలబడి

# పోరాడేది సిపిఐ ఒక్కటే

**సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**ఇల్లందకుంట,మే25 (ప్రజాజ్యోతి):**
పేద ప్రజల కోసం అనునిత్యం పోరాటాలు చేస్తూ పేదల అభ్యున్నతికి పాటుపడే పార్టీ సిపిఐ ఒక్కటే నని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. ఆదివారం రోజున ఇల్లంద కుంట మండల మహాసభ మల్యాల గ్రామంలో మాదారపు రత్నాకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ మార్క్సిజం, లెని నిజం పునాదులపై ఆవిర్భవించిందని సమాజంలో అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం నిర్విరామ పోరాటం చేస్తుందని భూమి లేని నిరుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, యువతకు ఉపాధి హక్కుల సాధన కోసం, పేద పిల్లలకు ఉచిత విద్య, వైద్యం కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు.దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం,భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, బానిసత్వం పోవాలని విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సిపిఐ నాయకత్వం వహించిందని 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన పార్టీ అని 4,500 మంది అమరవీరులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఆయన తెలిపారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి 11 సంవత్సరాలు అవుతున్న పేదవాడి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని, ఉద్యోగ ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫల%శీ% చెందారని ఆరోపించారు. కార్పొరేట్ బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్, ఇజ్జిగిరి రాంగోపాల్, బుర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆప్యాయత అనురాగాలకు ప్రతిరూపమే పాఠశాల స్నేహబంధం

**సుల్తానాబాద్ మే 25 (ప్రజాజ్యోతి)**
ఆప్యాయత అనురాగాలకు ప్రతిరూపమే పాఠశాల స్నేహబంధమని నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 2004-0 5 విద్యా సంవత్సరం విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అలనాటి స్నేహ స్మృతులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. విద్యార్థులతో సైతం ఉపాధ్యాయులు వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రక్త సంబంధాల కంటే చిన్ననాడు విద్యను అభ్యసించిన పాఠశాల స్నేహబంధం ఎంతో ఆప్యాయత అనురాగాలతో కూడి ఉంటుందని విద్యార్థులు పేర్కొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్ననాడు తోటి స్నేహితులతో గడిపిన మధురానుభూతులను మళ్లీ తిరిగి గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులు సరైన బోధన చేసి వారి



జీవితానికి ఉన్నత బాటలను నిర్మించాలని ఉపాధ్యాయులను శాలువులతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈప్రధానోపాధ్యయులు రాంకిషన్ రావు,భరత్ కుమార్ మరియు శ్రీనివాస్, జగత్పాల్, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, గరిగంటిరాజు,ముత్యాలమహేందర్, గుడుగులవిద్యాసాగర్, గుడుగులఉమేష్, మంజుల, కస్తూరి, స్వప్న,అంజలి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంగుల శంకుస్థాపన



**కరీంనగర్ రూరల్,మే 25 ,ప్రజాజ్యోతి:**
20వ డివిజన్ ఆరేపల్లిలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఈ డివిజన్ గతంలో గ్రామ పంచాయతీగా ఉండేదని,డివిజన్ వాసులకు స్మశాన వాటిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్మశాన వాటిక నిర్మాణానికి 15వ ఫైనాన్స్ నిధుల నుండి సుమారు రూ.49.50 లక్షల రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఆరేపల్లి నుండి రాణిపూర్ నగునూరు దుర్గామాత ఆలయానికి వెళ్లే దారిలో సాధారణ నిధుల ద్వారా సుమారు 12 లక్షల రూపాయలను వెచ్చించి కల్వర్టును నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఎన్నారైల ఆధ్వర్యంలో జూన్ రెండవ తేదీన అమెరికాలో డలాస్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నారని.. ఆ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు తాను కరీంనగర్ జిల్లాకు చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లు హాజరవుతున్నట్లు తెలిపారు.టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇటీవల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ కార్పొరేటర్లు తుల బాలయ్య, జంగిలి సాగర్,జంగిలి ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేష్, నాయకులు పిల్లి మహేష్ గౌడ్,మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మ, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు,ఆరెపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు




**జమ్మికుంట,మే25(ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం 190 వ బూత్ అధ్యక్షులు తాటికంటి మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించారు. ఈసందర్భంగా మోడీ తన మనసులోని మాటను దేశ ప్రజలతో పంచుకున్నారు, కాశ్మీర్ లోని పాహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత దేశ ప్రజలు మొత్తం ఏకతాటిపైకి వచ్చి పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదులను అంతమొందించాలని ప్రజలు వారిలోని ఆక్రోశాన్ని వివిధ రకాల నిరసనల రూపంలో వ్యక్తంచేశారు, దాని స్ఫూర్తితోనే భారత ఆర్మీ పాకిస్థాన్ దేశంలోకి వారి ఇళ్ళలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను అంతమొందించి, సమర్థవంతంగా వారి లక్ష్యాన్ని పూర్తి చేసిందని కొనియాడారు, అలాగే మన తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో మహిళా రైతులు వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని డ్రోన్ల ద్వారా రోజులో రెండు మూడు గంటల్లో వ్యవసాయం చేస్తూ మన తెలంగాణా ఆడబిడ్డలు దేశానికి ఆదర్శంగా నిలిచారని, వారిని స్కై వారియర్స్ గా కొనియాడారు, చేతి వృత్తుల్లో నైపుణ్యం పెంచుకుని డిజిటల్ పద్ధతిలో అనూహ్య వేగంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని దీనిని దేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇంచార్జీ ఆకుల రాజేందర్, బూత్ అధ్యక్షులు తాటికంటి మల్లేష్, మదిర పద్మలత, పొనగంటి రవి, ఉదుగుల మహేందర్, కైలాసకోటి గణేష్, యగ్గని చందు, ఆకుల పోచయ్య, బిట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్ రూరల్,మే 25 ,ప్రజాజ్యోతి:**
ఆదివారం కొత్తపల్లి లోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 47వ రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపిక నిర్వహించారు,ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు,బసరవేణి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్స్ బాయ్స్,గర్ల్స్ సెలెక్షన్స్ ట్రైల్స్ లో సుమారు 150 మంది పైగా పాల్గొన్నారని ఇందులో సెలెక్ట్ అయినా క్రీడాకారులు .వచ్చే నెల 4నుండి6 వరకు నల్గొండ జిల్లా నకరికల్ లో జరిగే 47వ రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి నామిలకొండ ప్రభాకర్, హ్యాండ్బాల్ కోచ్ మూల వెంకటేష్,దాసరి మల్లేష్,పెద్దపల్లి సురేందర్,సిరిసిల్ల కృష్ణహరి,రాజు,తిరుమలేష్,శ్రీకాంత్,విజయ్, సూర్య,అమర్ రాజు,సాయి, శివాజీ,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన గ్రామ పాలన అధికారి పరీక్షల

**అదనపు కలెక్టర్ డి వేణు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే-25:**
పెద్దపెల్లి జిల్లాలో గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.ఆదివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవు కావాల్సి ఉండగా 82 మంది అభ్యర్థులు హాజరయ్యారని పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) 25**
నేడు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8:30 ని.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మంథని కార్యాలయం నందు గుంజపడుగు గ్రామంలో 2.90 కోట్లతో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్ట్ కు సంబంధించిన అనుమతి పత్రాలను మంత్రి చేతుల మీద మంథనిలో ఏసిఎస్ చైర్మన్ పాలకవర్గానికి అందజేస్తారు. ఉదయం 9:00 గంటలకు మంథని బస్ డిపో సమీపంలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రీమ్, స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా మంథని టౌన్ గ్రామీణ ప్రోటోటైపింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు కొయ్యూరులోని సరస్వతీ పుష్కరాలకు వెళుతున్నభక్తులకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఘనంగా సాగిన బీరన్న సుంకు బియ్యం కార్యక్రమం

**వీణవంక మే 25(ప్రజా జ్యోతి)**



వీణవంక మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా నడుస్తున్న బీరన్న ఉత్సవాల భాగంగా ఆదివారం సాయంత్రం బీరన్న సుంకు బియ్యం కార్యక్రమాన్ని గొల్ల, కురుమ కులస్తులు ఒగ్గు పూజారుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బీరన్న, కామరతి వివాహ మహోత్సవానికి ముందస్తుగా, సుంకు బియ్యాన్ని గొల్ల కురుమ కుల పెద్దలు, గొల్ల,కురుమ కులస్తులు సంతోష సంబరాలతో పాల్గొన్నారు.సుంకు బియ్యం కార్యక్రమంలో బీరన్న పూజారుల హాస్య అల్లరి గొల్ల, కురుమ కులస్తులను సంతోషపరిచింది. బీరన్న లగ్గబోనానికి గొల్ల కురుమ ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది.రాత్రి సరుగు చేసిన తర్వాత బోనాలు తయారు చేసి,సోమవారం లగ్నం బోనానికి తయారుగా ఉండాలని,బీరన్న ఒగ్గు పూజారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా భూత గడ్డ సంపత్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 25:** భూతగడ్డ సంపత్ జన్మదినవేడుకను మనసుసేవసంస్థ అద్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనసు సేవా సంస్థ సభ్యులు కేకు కట్ చేపించి భూతగడ్డ సంపత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించి వేధపండితునితో ఆశీర్వాదం ఇప్పించి స్వీట్లు పంపిణీ చేశారు ఇకార్యక్ర మ ములో బొద్దుపల్లి శ్రీనివాస్,చంద్రగిరి రవి,పోతాని పురుషోత్తం,నూనె పరమేష్,చంద్రగిరి శరత్,భూతగడ్డ అజయ్,నక్క సంతోష్,నక్క సతీష్,జూబ్లీ రవి, ఆర్టీసీ రాజేషము , ప్రెస్ షబీర్ పాషా,పడాల శంకర్ గౌడ్,లక్ష్మీకాంత్ పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో మేక మృతి

**కోనరావుపేట:మే. 25. (ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో తిక్కల జగన్ అనే రైతుకు చెందిన మేకపోతు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.జగన్ రోజు మాదిరిగా తన మేకల మందను గ్రామ శివారులో మేతకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో గ్రామ మంచినీళ్ల బావి వద్ద మేస్తుండగా పైకి తెలి ఉన్న విద్యుత్ వైర్లు మేకపోతుకు తగిలి విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన కాపరి జగన్ మిగతా వాటికి షాక్ తగలకుండా జాగ్రత్త పడ్డాడు. సుమారు రూ.20 వేల నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు

# మీర్జంపేట్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 25**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా పోచమ్మ బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు శివసత్తుల పూర్ణకాలతో నెత్తిన బోనాలతో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మూల వెంకటేష్ ఉపాధ్యక్షులు తిప్పని కుమార్ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచల సదానందం గౌడ్ మహిళలు గౌడ కులస్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మావోయిస్టు పార్టీ అంతం అవుతుందనుకోవడం

# మోడీ ,అమిత్ షా భ్రమ

**ప్రజాస్వామిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 25:** మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమరుడు నంబాల కేశవరావు గంగన్న వీరమరణంతో మావోయిస్టు పార్టీ అంతం అవుతుంది అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారత హోం మంత్రి అమిత్ షా లు భావించడం వారి భ్రమ అని ప్రజాస్వానికి ఉద్యమకారుడు ఎరుకల రాజన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాయుధ గెరిల్లా మహా ఉద్యమం ఇంకా విస్తరిస్తుంది. ఇంకా బలపడుతుంది ఇది చరిత్ర చెప్పిన సత్యం . ఒక్కడే ఒకడు ఒక చారు మజుందార్ నాయకత్వంలో నక్సల్ భారీ శ్రీకాకుళం జగిత్యాల జైత్రయాత్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ గెరిల్లా జోన్స్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కొండపల్లి సీతారామయ్య పట్టుదల సిద్ధాంతాలు గేరిల్లా ఎత్తు గడలు అంటే 1980లో మధ్యభారతం ఆదివాసి ప్రాంతాలపై ప్రత్యేక దళాలను పంపించిన ఆ రోజుల్లో కొండపల్లి సీతారామయ్య సైద్ధాంతిక విధానం నాయకత్వం చాలా తక్కువ పదుల సంఖ్యలో రాష్ట్ర నాయకులు ఉండే వారని తెలిపారు – కానీ నేడు మావోయిస్టు పార్టీ చాలా బలంగా ఉందని వందలాదిమంది నంబాల కేశవరావులు , వేలాది నల్ల ఆదిరెడ్డి శీలం నరేష్ లు కో అంటే కో అంటున్న పెద్దపెల్లి కోటన్నాలు, పుట్లకొద్ది పులి అంజన్నలు పులి రాములు , విప్లవమే జె అంటే జేజేలు కొడుతున్న రానాపురం అమరవీరుల విప్లవ నినాదాలు, శ్రీకాకుళం నుండి మధ్య భారతం విస్తరించి ఆగిపోయిన నక్సల్ భారీ విప్లవ కెరటాన్ని మళ్లీ ఆకాశమెత్తు నిలబెట్టిన నంబాల కేశవరావు , రామకృష్ణ కామ్రేడ్ కిషన్ జి ఆనంద్ లు మోడీ అమిత్ షా లు అనుకున్నట్టు 2026 మావోయిస్టులు అంతం సాధ్యం కాదని స్పష్టం చేశారు.మావోయిస్టులు ఎత్తుగడలు మార్చుకుంటే 2030 భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం ఖాయం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ 20 ఏళ్ల కాలంలో దేశంలో కార్మికుల పని స్థలాల నుంచి లక్షల సంఖ్యలో బయటకు గెంటేయడం , చదువుకున్న వాళ్లకు అసలే ఉద్యోగాలు లేక వేల సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యావంతులు , ధనిక వర్గం పిల్లలు భారతదేశంలో ఉపాధి లేక అమెరికా లాంటి పెట్టుబడి దేశాలలో వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన చెందారు. ఈ మధ్యకాలంలో వాళ్లను కూడా అమెరికా అగ్రరాజ్యం చేతులకు కాళ్లకు సంఖ్యలు వేసి తన్ని పంపిస్తున్న విధానం, లక్షల రైతుల ఆత్మహత్యలు , మధ్య భారత్ ఆదివాసి ప్రజలు కాల్చివేతలు , మణిపూర్ భారత మాత బట్టలిప్పి బహిరంగ రేప్ లకు పాల్పడుతున్న మత పిచ్చివాళ్లు , ఎస్సీ ప్రజలకు భద్రతే లేదు ఇవన్నీ భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి అనుకూలమైన విషయాలుగా చెప్పుకోచ్చారు భారత బూర్జువ పార్లమెంటు రాజకీయాలలో పేద రెడ్లకు పేద బీసీలకు పేద ఎస్సీ వాళ్లకు అవకాశాలు లేవు డబ్బు ఉన్న వారిదే రాజ్యం – భారతదేశంపై ప్రపంచ సామ్రాజ్యవాదుల ఆధిపత్యం పెరిగింది , దేశంలో ప్రజల సంపద అన్ని రకాల వనరులు దోపిడీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు దోపిడీకి అడ్డంగా ఉన్న మావోలు ఆదివాసులు అందుకే వారి అంతం కోసం కగార్ యుద్ధంను ప్రవేశం పెట్టించిన అమెరికా ప్రపంచ సామ్రాజ్యవాదులు ,దేశంలో అన్ని ప్రైవేటుపరమే భూమి నీరు విద్యా వైద్యం ప్రైవేట్ యజమాన్యం చేతిలో ఉంది దేశ రక్షణ కొరకు భారత సైన్యం కాంట్రాక్టు బేసిక్ రిక్రూట్మెంట్ జరుగుతుంది అదే అగ్ని వీర ఇంత గోరంగా భారత దేశంలో పుట్టిన పౌరుల స్థితి ఉన్నప్పుడు ప్రజలు విప్లవం చేయక తప్పదు మిగిలింది ఒకటే బానిసగా జీవిస్తావా ? ఎదిరించి విప్లవం తీసుకొచ్చుకుంటావా తెలుసుకో భారతీయుడు, నిజాన్ని తెలుసుకో లేకపోతే చరిత్ర ఎప్పుడు అర్థం కాదు మావోయిస్టుల పోరాటం వాళ్ల కోసం కాదు ఆదివాసుల కోసం కాదు మన అందరి జీవిత అవసరం కోసం అని సామాజిక న్యాయం కోసం అని నువ్వు ఎప్పుడు గ్రహిస్తావో అప్పుడే నువ్వు మనిషివి అనేది లెక్క ప్రారంభం అవుతుంది అని పేర్కొన్నారు

# జీవితమే ఉద్యమంగా మలుచుకున్న మిత్రుడు మునీర్ కు అశ్రునివాళి

**అభ్యుదయ రచయితల సంఘం.జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 25:** ఆదివారం ఉదయం మునీర్ హైదరాబాద్ లో హాస్పిటల్లో అనారోగ్యంతో పోరాడుతూ ఒరిగిపోయాడని, మంచిర్యాలకు తీసుకు వస్తున్నామని మునీర్ తమ్ముడు మోహియొద్దీన్ ఫోన్ చేసి చెప్పడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని.అభ్యుదయ రచయితల సంఘం.జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునీరు తనకు 1982 లో సింగరేణిలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి పరిచయం అని.అంతకు ముందునుండే ఆయన సింగరేణిలో పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ,ఏఐటీయూసిలో మిలిటెం టు యువ నాయకుడుగా క్రియాశీలంగా ఉన్నాడు.తను కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేయడంవల్ల,రచయితగా,జర్నలిస్టుగా కూడా ఉండడంవల్ల మా ఇద్దరి అనుబంధం ఆ తర్వాత కాలంలో ఇప్పటివరకు ఎంతో ఆత్మీయంగా కొనసాగుతూ వచ్చిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ యోధుడు,గనికార్మికోద్యమ నేత విటీ అబ్రహాం ప్రియ శిష్యుడుగా ఉద్యమ ఓనమాలు దిద్దుకొని జీవితమే ఉద్యమంగా చివరిదాకా ప్రజలకోసం పనిచేసిన మిత్రుడు మునీర్ ఇక లేడని మనసు నమ్మలేకపోతుంది.నేడు మధ్యాహ్నం మునీర్ ఇంటికి వెళ్లి బాధాతప్త హృదయంతో మిత్రుడిని కడసారి దర్శించుకొని కన్నీటి నివాళి అర్పించినట్లు తెలిపారు. మునీర్ కాలానుగుణంగా చాలా పాత్రలు పోషించాడు.అన్నిట్లో తనదైన ప్రత్యేక ముద్రను వేసుకున్నాడు.మునీర్ మొదట కమ్యూనిస్టుగా మిలిటెంటు పోరాటాల్లో పాల్గొన్నాడు.జైలు జీవితం అనుభవించాడు.ఆ తర్వాత జర్నలిస్టుగా నిజాలను నిర్భయంగా రాసే కలం యోధుడుగా కార్మిక వర్గపోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచాడు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సింగరేణిలో అన్నికార్మిక సంఘాలను సమన్వయ పరిచి సకలజనుల సమ్మెలో భాగంగా సింగరేణిలోకూడా సమ్మె విజయవంతానికి విశేష కృషిచేశారు.మునీర్ రచయిత కూడా.ఆయన తన పోరాట అనుభవాలను సంక్షిప్తంచేస్తూ రెండు పుస్తకాలు కూడా రాశాడు.ఆ పుస్తకాల ఆవిష్కరణకు అభ్యుదయ రచయితల సంఘం నేతగా తననుకూడా అతిథిగా ఆహ్వానించినట్లు గుర్తు చేశారు .ఉద్యమ మిత్రుడి గురించి ఎంతరాసినా తక్కువే.

మునీర్. అని ఒక కవిత రాశారు
ఒక ఉద్యమ కెరటం.
ఆ కెరటం ఒరిగినా
ఆహోరూ మార్చింగ్ గీతమై
జనం గుండెల్లో
నిత్యం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది
అతడు ఒక కమ్యూనిస్టు
అతడు ఒక రివల్యూషనిస్టు
అతడు ఒక జర్నలిస్టు
అతడు ఒక సెక్యులరిస్టు
అతడు ఒక డెమ్రక్రటిస్టు
అతడు ఒక పేట్రియటిస్టు
అతడు ఒక హ్యూమనిస్టు
నదుల్లాంటి అన్నిప్రవాహాల్ని
అంతర్లీనం చేసుకున్న
ఆయన ఒక సముద్రం
సముద్రం నిత్యం ధనిస్తూనే ఉంటుంది
అది మనందరిని మేల్కొలుపుతూనే ఉంటుంది
మిత్రడికి ఇక సెలవు అని.కన్నీటి వీడ్కోలు.. పలికారు

# జాతీయ స్థాయిలో మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

**మెట్ పల్లి ప్రతినిధి, మే 25, ప్రజాజ్యోతి :**
జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆర్గనైజేషన్ నుండి 12 మంది విద్యార్థులు బెల్టు పరీక్షలో పాల్గొన్నారు. ఇందులో మెట్పల్లి కేంద్రానికి చెందిన పదిమంది విద్యార్థులు శనివారం రోజున జె.కె.ఏ ఇండియా జపాన్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో జరిగిన బెల్ట్ పరీక్షా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి కేంద్రానికి చెందినా ఐదుగురు విద్యార్థులు వి. శ్రివస్రావ్, జి. శ్రేయాన్ కార్తిక్, జి. శ్రికేష్, ఎ. కృతిక్, వి. శ్రీనిధి లు బ్లాక్ బెల్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణత సాధించారు. అలాగే అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్టు పరీక్షలో అయిదుగురు విద్యార్థులు ఎస్. హర్షిని బి.హిరణ్య ఎం. నిఖిల్, బి. చైతన్య వి. శ్రీకృపలు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ గారి చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ లు సర్టిఫికెట్లు, అవార్డులు అందజేసారు. అనంతరం విద్యార్థుల బ్లాక్




బెల్ట్ సాధనకు శిక్షణను ఇచ్చి కృషి చేసిన మెట్ పల్లి బ్రాంచ్ కరాటే మాస్టర్ వంశీ నాయుడును రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు వంశీ నాయుడు, ప్రశాంత్, కృష్ణ, భగవత్, విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరి హాస్పిటల్ వారి ఉచిత వైద్యం

**మెట్ పల్లి ప్రతినిధి, మే25 ,ప్రజా జ్యోతి:**
డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల లోని గ్రామపంచాయతీ ఆవరణలో చిన్న పిల్లలలో వచ్చే సంబంధిత వ్యాధులకు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ చిలుక చైతన్య తెలిపినారు . పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య సిరి పిల్లల హాస్పిటల్ మెట్పల్లి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు డాక్టర్ చైతన్య ఉచిత




వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసినారు.

# రోహిణి కార్తె ప్రారంభ ఆదివారం సందర్భంగా
# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల, మే25,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో లో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో ఘనంగా సూర్య భగవానుని పల్లకిసేవ భక్తుల చే నిర్వహించారు 25 వ తారీకు రోహిణి కార్తె ప్రారంభ సందర్భంలో దేశంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని రోహిణిలో తీవ్రమైన ఎండలు ఉంటాయి కాబట్టి ప్రజలందరికీ ఎక్కువ కాకుండా కొంత ఎండ ఉండి ప్రజలందరూ చల్లగా ఉండాలని సూర్య భగవంతుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా సూర్య భగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు ఆచార్యులు వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజుఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారంఆరాధిస్తారు అని ఈ ఆదివారం రోజున సూర్య భగవానుని పూజించి వారంలో తొలి రోజు ప్రారంభ సందర్భంలో స్వామి వారికి సకల పూజలు చేసి అలాగే ఈ రోజు ప్రతిరోజు పశు పక్షాదులకు తమ తమ శక్తి మేర ఆహారాన్ని అందిస్తే అన్ని శుభాలు కలిగి ఆరోగ్యం గా వుంటారు అని



వివరించారు అలాగే ప్రతి ఆదివారం రోజున మద్యం, మాంసం తినకుండా ఉండి కూరగాయలతో ఆహారాన్ని తిన్నట్లు అయితే శుభం కలుగుతుంది అని వివరించారు యింతటి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల లో కొలువైన శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వోద్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, గౌరవ అధ్యక్షులు నాయినివిద్యాసాగర్‌రావు,లత,ధర్మకర్త భారతాలసాగర్, గీత,దేవదాస్, ప్రదీప్, రవీందర్ రాజు,మల్లారెడ్డి, సత్యనారాయణ,అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## దేవిశ్రీ గార్డెన్ లో నేడు రాజీవ్ వికాసం ఇంటర్వ్యూలు

**జగిత్యాలటౌన్ ,మే 25 ,ప్రజా జ్యోతి :**
జగిత్యాల లోని రాజీవ్ వికాసం బీసీ కార్పొరేషన్ దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో ఉండటం మూలంగా బైపాస్ రోడ్ లో గల దేవిశ్రీ గార్డెన్ లో జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇంటర్వ్యూలో నిర్వహించబడును అని అధికారులు తెలిపారు.

ఇతర కార్పొరేషన్ వారు వివిధ కారణాల కారణంగా నిన్న నేడు హాజరు కాకపోతే నేడు హాజరు కావచ్చు అని తెలిపారు

## హరిత హోమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికై ఏమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి వినతి

**జగిత్యాల టౌన్, మే 25,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ (పల్లి గ్రౌండ్) కు చెందిన హరిత హోమ్స్ అసోసియేషన్ కాలనీవాసులు జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు .హరిత హోమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం జరిగింది.అనంతరం కాలనీలో డ్రైనేజీ , సిసి రోడ్లు, కరెంట్ పోల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలుపగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని అన్నారు.త్వరలోనే మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువా పుష్పగుచ్చంతో కాలనీవాసులు సత్కరించారు.కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ఆరుముళ్ళ నర్సమ్మ తనయులు ఆరుముళ్ళ పవన్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ సమిండ్ల రాజేష్ ఆర్థిక కార్యదర్శి కాసం రాజశేఖర్ ఉపాధ్యక్షులు భీమనాతి లక్ష్మణ్ సహాయ కార్యదర్శి దాత్రిక రాజు అధ్యక్షులు నూనె శ్రీనివాస్ నల్లెల మల్లేశం చింత చంద్ర శేఖర్ జైశెట్టి శ్రీనివాస్ ప్రకాశ్ భువనగిరి శ్రీధర్ బల్లూరి సత్యం రావు ఆన్నమనేని శ్రీనివాస్ మాధవ్ రంజిత్ పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా
## గ్రామ పాలన అధికారి పరీక్ష
### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల, మే25,ప్రజాజ్యోతి**
గ్రామ పాలన అధికారి రాత పరీక్ష – 2025 ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 149 అభ్యర్థులకు గాను 142 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 7 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాపుర్-కొత్తపల్లి గ్రామములో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ
### పాల్గొన్నా ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం



**మల్యాల,మే25,ప్రజాజ్యోతి**
జాతీయ నేత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.సర్వాపూర్–కొత్తపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం ప్రజల హక్కులను రక్షించే గొప్ప పత్రిక. ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజం ప్రగతిపథంలోకి చేరుతుంది" అని అన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాలు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామంలో డా. అంబేద్కర్ విగ్రహం నెలకొనడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమములో ఎమ్మెల్యే సత్యం తో పాటు ఎఎంసి ఛైర్మెన్ మల్లీశ్వరిశ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ నాయకుడు మ్యాక లక్ష్మణ్ ,దొంగ అనందరెడ్డి, దారం ఆదిరెడ్డి , ముత్యం శంకర్, శనగరపు తిరుపతి, జంగిలి హన్మంతు, సదాశివ రెడ్డి, మీట్టి శ్రీనివాస్, నలువలు సంజీవ్, బండి రవి గౌడ్, బీపీ రమణ, సంత ప్రకాష్ రెడ్డి మరియు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.